భయపడకుడి. మీరనేకమైన పిచ్చుకల కంటె శ్రేష్టులు (మత్తయి 10:29-31). ఆయన బిడ్డలమైన మనకు కావలసిన వన్నియును ఆయన మన కనుగ్రహించును (మత్తయి 6:25-33). ఆయన తలంపులు గాని, మార్గములు గాని మనమెన్నడును గ్రహింపలేము. ఆయన మన విషయములలో యేర్పాటు చేసిన సమయము కూడ మనకు తెలియదే, కనుక ప్రజలు మనకు దేవుని యందు గల విశ్వాసమును, ఆయన మనలను కాపాడుచున్న విధమును బట్టి మనము సంతోషించుటను వారు చూచి తెలుసుకొనునట్లు మన జీవిత విధానమును మలచు కొందుము. మనము దేవుని యందు సంతోషించుటను బట్టి వారు దేవుని వైపు ఆకర్షితులు కాగలరు.

Visit www.gospelteacher.org to print copies and to view the English article.



# ప్రభువు కొరకు కనిపెట్టుము

## Wait on the Lord

*by Susie Frederick*

నీవు యెప్పుడైన విసుగు కలిగియుంటివా? ‘విసుగు’ అనేది మానవత్వము. నిర్ణీత సమయములో మనము ఒక ప్రత్యేకమైన స్థలము నకు వెళ్లవలెనని తొందర పడుచుందుము. మన బిడ్డలు మనకు వెంటనే విధేయులు కావలెనని కోరుదుము. మనము చేయదలచిన పని ఆ నిర్ణీత సమయములో పూర్తికావలెనని కోరుదుము. మన పద్ధతి.మనము ఏర్పాటు చేసుకొనిన సమయము శ్రేష్ఠమైనవని తలంతుము. అయితే దేవుడు ఆ విధంగా చెప్పటం లేదు. మనకు శ్రేష్ఠమైన వేమో, అని యెప్పుట జరుగుట మనకు శ్రేష్ఠమో ఆ విషయములను గూర్చి బైబిలు గ్రంధములో అనేక పర్యాయములు మనకు సూచింపబడినవి.

కొన్ని వందల సంవత్సరములు క్రిందటనే దేవుని ప్రవక్తలైన వారు రక్షకుని గూర్చి ప్రవచించిరి. యేసు ప్రభువు పుట్టక పూర్వము నుండియే దేవుని ప్రజలైన వారు విమోచనము కొరకు ఆశించు చుండిరి. ఈ లోకములో యేసు ప్రభువు యొక్క జననమును గూర్చిన శ్రేష్ఠమైన, స్పష్టమైన నిర్ణీత సమయము దేవునికి తెలియును. ఆయన మనకొరకు బలియై, రక్షణ సంకల్పమును గూర్చి కూడ ఆయనకు తెలియును. “అయితే కాలము పరిపూర్ణమైనపుడు దేవుడు తన కుమారుని పంపెను. ఆయన స్త్రీయందు పుట్టి మనము దత్తపుత్రులము కావలెనని ధర్మ శాస్త్రమునకు లోబడి యున్న వారిని విమోచించుటకై ధర్మశాస్త్రమునకు

లోబడిన వాడయ్యెను. మరియు మీరు కుమారులై యున్నందుననాయనా, తండ్రీ అని మొరపెట్టు తన కుమారుని ఆత్మను దేవుడు మన హృదయములలోనికి పంపెను. కాబట్టి నీవికదాసుడువు కావు, కుమారుడవే. కుమారుడవైతే దేవుని ద్వారా వారసుడవు" (గలతీ 4:4-7).

దేవుడు అనంత జ్ఞాని యని, సర్వశక్తి సంపన్నుడని, స్వభావమును బట్టి ప్రేమ స్వరూపి యని మనము నమ్ముదుము. మనకు ఏదైనా ఒక శ్రేష్టమైన విషయము సంభవించినపుడు, దేవుడు శ్రేష్టమైన దానిని మనకు యిచ్చునని తలంచక ఎందుకు నీవు సందేహించెదవు? మన జ్ఞానముపై యెక్కువైన నమ్మకము కలిగి యుంటిమా? ఆ విధముగ చేయకుండునట్లు దేవుడు మనలను హెచ్చరించు చున్నాడు. "నీ స్వబుద్ధిని ఆధారము చేసికొనక నీ పూర్ణ హృదయముతో యెహోవా యందు నమ్మక ముంచుము. నీ ప్రవర్తన అంతటి యందు ఆయన అధికారముననకు ఒప్పుకొనుము. అప్పుడు ఆయన నీ త్రోవలను సరాళము చేయును" (సామెతలు 3:5-6).

నీవు ఈ పై విషయములను తెలిసికొని వాటిని నమ్మిన తరువాత కూడ దేవుని కొరకు కనిపెట్టుటకు నీకు కష్టముగా యున్నదా? దేవుని సమయము, ఏర్పాటు కొరకు కనిపెట్టుటకు కారణములను, ప్రేరకములను గూర్చి ప్రవక్తయైన యెషయా, ఈ విధముగా చెప్పుచున్నాడు. "మీ యందు దయ చూపవలెనని యెహోవా ఆలస్యము చేయుచున్నాడు. మిమ్మును కరుణింప వలెనని ఆయన నిలువబడి యున్నాడు. యెహోవా



న్యాయము తీర్చు దేవుడు. ఆయన నిమిత్తము కనిపెట్టు కొనువారందరు ధన్యులు" (యెషయా 30:18). యెహోవా కొరకు ఎదురు చూచువారు నూతన బలము పొందుదురు (యెషయా 40:31), తన కొరకు కనిపెట్టు వారి విషయమై నీవు తప్ప తన కార్యము సఫలము చేయు మరి ఏ దేవునిని ఎవడు ఏ కాలమందు చూచి యుండలేదు (యెషయా 64:4). యెహోవా కొరకు ఎదురు చూచెదను. రక్షణ కర్తయగు నా దేవుని కొరకు నేను కనిపెట్టి యుందును. నా దేవుడు నా ప్రార్ధన ఆలకించును (మీ కా 7:7). మన అసహనమును గూర్చి దేవునికి తెలియును కనుక కొన్ని విషయములలో ఈ అసహనమును దేవుడు చూచి, చూడనట్లున్నాడు. "మనము నిరీక్షణ కలిగిన వారమై రక్షింపబడితిమి. నిరీక్షింపబడునది కనబడునప్పుడు, నిరీక్షణతో పని యుండదు. తాను చూచుచున్న దాని కొరకు ఎవడు నిరీక్షించును? మనము చూడని దాని కొరకు నిరీక్షించిన యెడల ఓపికతో దాని కొరకు కనిపెట్టుదుము" (రోమా 8:24-25).

మనము అత్యంత ప్రాముఖ్యమైన నిత్యరక్షణ కొరకు దేవుని యందు నమ్మిక కలిగి యుండిన, చిన్న చిన్న విషయములకు కూడ దేవుని యందు నమ్మిక కలిగి యుండలేమా? "తన స్వంత కుమారుని అనుగ్రహించుటకు వెనుతీయక మన అందరి కొరకు ఆయనను అప్పగించిన వాడు ఆయనతో పాటు సమస్తమును మనకెందుకు అనుగ్రహింపడు"? (రోమా 8:32). మీ తల వెంట్రుకలన్నియు లెక్కింపబడి యున్నవి. గనుక మీరు

**Especially for Women**

# Wait on the Lord

Do you ever get impatient? It is part of being human. We are in a hurry to arrive somewhere by an appointed time. We want our children to obey immediately. We have a plan, and want to see it happen on schedule. We think our way and our timing is the best. But that is not what God says. We are told and shown many times in the Bible: God knows what is best, and when it is best to happen.

For hundreds of years, the prophets of God foretold the coming of the Saviour. God's people were desiring deliverance long before the coming of Jesus Christ. But God knew the exact time when it was best for Jesus to be born, and the exact time when He should be sacrificed for our salvation. *"But **when the fullness of the time had come**, God sent forth His Son, born of a woman, born under the law, to redeem those who were under the law, that we might receive the adoption as sons. And because you* [Christians] *are sons, God has sent forth the Spirit of His Son into your hearts, crying out, 'Abba, Father!' Therefore you are no longer a slave but a son, and if a son, then an heir of God through Christ"* (Gal. 4:4-7).

We believe that God is all-wise, has all power, and is loving by nature. Why would we doubt that He not only knows **what** is best, but **when** it is best to happen? Do we trust too much in our own understanding? We are cautioned about doing that: *"Trust in the Lord with all your heart, and lean not on your own understanding; in all your ways acknowledge Him, and He shall direct your paths"* (Prov. 3:5-6).

Even believing this, do we find it difficult to wait on the Lord? We are given reasons, and incentives, to wait on His timing. Isaiah tells us that those who wait on the Lord will be blessed (Is. 30:18), their strength will be renewed (40:31), and God will act on their behalf (64:4). And while we wait, God hears us (Micah 7:7). But God knows our impatient nature, and does not condemn our eagerness in some matters. Paul speaks about our **eagerness** for deliverance from the troubles of the world, and from persecution, in Romans 8:23, 25: *"...even we ourselves groan within ourselves, **eagerly** waiting for the adoption, the redemption of our body....But if we hope for what we do not see, we **eagerly** wait for it with perseverance."*

If we can trust God in such a serious matter as our eternal salvation, can we not also trust Him in small matters? (See Rom. 8:32.) God — who knows even the number of hairs on our heads (Matt. 10:29-31) — will certainly know and do whatever is best for those who are His children (see also Matt. 6:25-33). We may never understand His reasons, or His ways. But we can be confident that God's ways — and His timing — are best for us. Let us live in such a way that people may see our trust in Him, and our joy in His care. And in seeing our joy, others will be drawn to Him.

— Susie Frederick
www.gospelteacher.org

The Telugu article was translated by Jessie Salome Jason
and is based on this English article.
We suggest printing the Telugu article on the front and back of one sheet of paper,
then folding each paper one time.
You have our permission to print as many copies as you need.